# తెలంగాణ బిల్లు రాజ్యసభలో ఎప్పుడు ఆమోదం పొందింది?

**17. 2011, ఫిబ్రవరి 12న తెలంగాణ రాజకీయ జేఏసీ సహాయనిరాకరణ ఉద్యమ షెడ్యూల్ ప్రకటించిన కార్యక్రమాలు జతపరచండి.**

ఎ. 2011, ఫిబ్రవరి 13 — 1. గ్రామ గ్రామాన చాటింపులు
బి. 2011, ఫిబ్రవరి 14 — 2. నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీ
సి. 2011, ఫిబ్రవరి 15 — 3. జైల్ భరో కార్యక్రమం
డి. 2011, ఫిబ్రవరి 16 — 4. కాంగ్రెస్, టీడీపీ ఎంపీ,ఎమ్మెల్యేల ఇంటి ముందు సమ్మె

ఎ) ఎ-1, బి-2, సి-3, డి-4 బి) ఎ-4, బి-2, సి-3, డి-1
సి) ఎ-1, బి-4, సి-3, డి-2 డి) ఎ-3, బి-2, సి-1, డి-4 **జవాబు : ఎ**

**వివరణ :**
2011, ఫిబ్రవరి 13-గ్రామ గ్రామాన చాటింపులు
2011, ఫిబ్రవరి 14-నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీ
2011, ఫిబ్రవరి 15-జైల్ భరో కార్యక్రమం
2011, ఫిబ్రవరి 16-కాంగ్రెస్, టీడీపీ ఎంపీ,ఎమ్మెల్యేల ఇంటి ముందు సమ్మె



## సెప్టెంబర్ 19 తరువాయి

**18. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 2013, జనవరి 27, 28న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సమర దీక్ష జరిగింది
2. సమర దీక్ష కేసీఆర్ చేసిన నినాదం కాంగ్రెస్ కో ఖతం కరో - తెలంగాణ హాసిల్ కరో

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది
బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : సి**

**వివరణ -**
**సమర దీక్ష :** 2013, జనవరి 27, 28న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 36 గంటల సమర దీక్ష జరిగింది. ఈ దీక్షకు మద్దతు తెలియజేయడానికి వచ్చిన కేకే వినోద్, పొన్నం ప్రభాకర్‌పై ఉద్యమకారులు దాడి చేశారు. జనవరి 28న సమర దీక్షను ఉద్దేశిస్తూ కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చేసిన నినాదం కాంగ్రెస్ కో ఖతం కరో - తెలంగాణ హాసిల్ కరో

**సడక్ బంద్ :** 2013, మార్చి 21న అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి రాజకీయ జేఏసీ సడక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 44వ నంబర్ జాతీయ రహదారిని శంషాబాద్ నుంచి అలంపూర్ వరకు దిగ్బంధం చేశారు.

19. తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా కేంద్రంపై ఒత్తిడి పెంచే లక్ష్యంతో తెలంగాణ రాజకీయ జేఏసీ సంసద్ యాత్ర - చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో చేపట్టింది?
ఎ) 2013 బి) 2014
సి) 2011 డి) 2012
**జవాబు : ఎ**

**వివరణ :** సంసద్ యాత్ర
తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా కేంద్రంపై ఒత్తిడి పెంచే లక్ష్యంతో తెలంగాణ రాజకీయ జేఏసీ సంసద్ యాత్ర - చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ యాత్ర 2013, ఏప్రిల్ 29, 30 తేదీల్లో జంతర్ మంతర్ దగ్గర రాజకీయ జేఏసీ నిర్వహించింది. సంసద్ యాత్ర చలో - ఢిల్లీ కోసం 2013, ఏప్రిల్ 27 సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక రైలుకు తెలంగాణ ఎక్స్‌ప్రెస్ అని నామకరణం చేశారు.
2013, ఏప్రిల్ 29న తెలంగాణ సత్యాగ్రహ దీక్ష ప్రారంభమైంది. ఈ సత్యాగ్రహ దీక్షను మెయిన్‌స్ట్రీమ్ పత్రిక సంపాదకులు సుమిత్ చక్రవర్తి ప్రారంభించారు. ఈ దీక్షకు సుష్మా స్వరాజ్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రం వెంటనే పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడితే దానికి బీజేపీ మద్దతు ఉంటుందని ప్రకటించింది. ఈ దీక్షలో కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న ఆందోళనకు కేంద్రం స్పందించని పక్షంలో లక్షలాది మందితో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు. 2013, జూన్ 28న సీమాంధ్రలో ఆత్మీయ యాత్ర పేరుతో కృష్ణా జిల్లా నుంచి విశాఖ వరకు నమస్తే తెలంగాణ పత్రిక ఆధ్వర్యంలో యాత్ర సాగింది.

**20. తెలంగాణ రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో సకల జనభేరి భారీ బహిరంగ సభ ఎక్కడ జరిగింది?**
ఎ) నిజాం కళాశాల బి) ఓయూ
సి) కాకతీయ విశ్వవిద్యాలయం
డి) తెలంగాణ విశ్వవిద్యాలయం **జవాబు :ఎ**

**వివరణ :** సకల జనభేరి
2013, సెప్టెంబర్ 29న హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో తెలంగాణ రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో సకల జనభేరి భారీ బహిరంగ సభ నిర్వహించారు.

**2013లో జరిగిన ఇతర సంఘటనలు :**
2013, అక్టోబర్ 10న ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఫ్లోరైడ్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం దీక్ష నిర్వహించారు.
2013, అక్టోబర్ 1 జీవోఎంతో విడివిడిగా పార్టీలు సమావేశమయ్యాయి. 2013, అక్టోబర్ 19న జీవోఎంకి టీజేఏసీ తెలంగాణపై నివేదిక ఇచ్చింది.
2013, అక్టోబర్ 27న నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో తెలంగాణ విశ్వబ్రాహ్మణ పోరుగర్జన సభ జరిగింది. 2013, అక్టోబర్ 29న తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ క్లబ్‌లో సంపూర్ణ తెలంగాణ సదస్సు జరిగింది
2013, డిసెంబర్ 5న రాయల తెలంగాణను వ్యతిరేకిస్తూ 10 జిల్లాల తెలంగాణ కోసం టీజేఏసీ తెలంగాణ బంద్ కార్యక్రమం నిర్వహించింది.
2014, జనవరి 17న పది జిల్లాల తెలంగాణ కోసం టీజేఏసీ సంపూర్ణ తెలంగాణ సాధన దీక్షను ఇందిరాపార్క్ వద్ద నిర్వహించి తెలంగాణ బిల్లులో చేపట్టాల్సిన 13 సవరణలను ఏకగ్రీవంగా ఆమోదించారు. విద్యార్థులు తెలంగాణపై అసెంబ్లీలో వ్యతిరేక చర్చకు నిరసనగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు.
2014, జనవరి 26న గాంధీభవన్‌లో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన సీఎం కిరణ కుమార్‌రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు ఆంధ్ర సీఎం గో బ్యాక్, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి తీవ్ర అవమాన భారంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**21. ప్రత్యేక తెలంగాణ కోసం చేపట్టిన నిరాహార దీక్షలను జతపరచండి.**
ఎ. 1969, జనవరి 8-22 — 1.రవీంద్రనాథ్
బి. 1969, జనవరి 10-23 — 2. పోటు కృష్ణమూర్తి
సి. 1969, జూలై 20 - ఆగస్టు 1 — 3. కొండా లక్ష్మణ్
డి. 1969, ఏప్రిల్ 5 - 8 — 4. రవీంద్ర బాబు
ఎ) ఎ-1, బి-2, సి-3, డి-4
బి) ఎ-4, బి-2, సి-3, డి-1
సి) ఎ-3, బి-2, సి-1, డి-4
డి) ఎ-1, బి-4, సి-3, డి-2 **జవాబు : ఎ**

**వివరణ :**
1969, జనవరి 8-22 = రవీంద్రనాథ్
1969, జనవరి 10-23 = పోటు కృష్ణమూర్తి
1969, జూలై 20 - ఆగస్టు 1 = కొండా లక్ష్మణ్
1969, ఏప్రిల్ 5 - 8 = రవీంద్ర బాబు

**22. కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
వాదన (ఎ) - శ్రీకాంతాచారి 2009, డిసెంబర్ 4 రాత్రి 11 గంటలకు మరణించాడు
కారణం (ఆర్) - హైదరాబాద్‌లో ఎల్బీనగర్ చౌరస్తాలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు.
ఎ. (ఎ), (ఆర్) రెండూ సత్యం, (ఎ)కి (ఆర్) సరైన వివరణ
బి. (ఎ), (ఆర్) రెండూ సత్యం, (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు
సి. (ఎ) సత్యం, (ఆర్) సరైన వివరణ కాదు
డి. (ఎ) అసత్యం, (ఆర్) సరైన వివరణ
**జవాబు : డి**

**వివరణ :**
శ్రీకాంతాచారి అనే విద్యార్థి హైదరాబాద్‌లో ఎల్బీనగర్ చౌరస్తాలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తరువాత 2009, డిసెంబర్ 3న రాత్రి 11 గంటలకు మరణించాడు.

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

**23. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 2013, జూలై 30న హైదరాబాద్‌తో కూడిన 10 జిల్లాల తెలంగాణ ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రకటించింది.
2. 2014, ఫిబ్రవరి 30న యూపీఏ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లు ప్రవేశ పెట్టింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు **జవాబు : ఎ**

**వివరణ :**
2013, జూలై 30న హైదరాబాద్‌తో కూడిన 10 జిల్లాల తెలంగాణ ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రకటించింది. 2014, ఫిబ్రవరి 13న లోక్‌సభలో యూపీఏ ప్రభుత్వం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లును ప్రవేశపెట్టింది. 2014, ఫిబ్రవరి 20న రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది. 2014, మార్చి 4న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినం 2014, జూన్ 2న అని యూపీఏ ప్రభుత్వం ప్రకటించింది. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కాంగ్రెస్ తనదైన ముద్ర వేసిందని చెప్పుకోవచ్చు.

**24. ఒక ఓటు - రెండు రాష్ట్రాలు అనే నినాదాన్ని ఏ సభలో ఇచ్చారు?**
ఎ) కాకినాడ బి) వరంగల్
సి) నిజామాబాద్ డి) హైదరాబాద్
**జవాబు : ఎ**

**వివరణ :** 1998లో లోక్‌సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ నాయకత్వం కాకినాడలో ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కు మద్దతు పలికారు. తెలంగాణ రాష్ట్రం కోసం మద్దతు పలికిన మొదటి జాతీయ పార్టీ. 1997లో కాకినాడ సభలో ఒక ఓటు - రెండు రాష్ట్రాలు అనే నినాదాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో అటల్ బిహారీ వాజ్‌పేయి మాట్లాడుతూ 'యూపీలో ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్‌లో ఛత్తీస్‌గఢ్, బీహార్‌లో జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ, మహారాష్ట్రలో విదర్భ తదితర రాష్టాల ఏర్పాటుకు తాము సిద్ధమే' అని ప్రకటించారు. 2000లో ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్ రాష్ట్రాలను ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

**25. నిజాం కాలేజీలో జరిగిన రణభేరి సభకు బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభ ఎప్పుడు జరిగింది?**
ఎ) 2010, జనవరి 23
బి) 2010, జనవరి 24
సి) 2010, జనవరి 25
డి) 2010, జనవరి 26 **జవాబు : ఎ**

**వివరణ :** రణభేరి
2010, జనవరి 23న నిజాం కాలేజీలో జరిగిన రణభేరి సభకు బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ యువకులెవరూ బలిదానాలు చేసుకోవద్దని హితవు పలికారు. మరోవైపు తెలంగాణ ఏర్పాటుపై జాప్యాన్ని నిరసిస్తూ బీజేపీకి చెందిన యెండల లక్ష్మీనారాయణ 2010, ఫిబ్రవరి 15న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. 2010, జూలై 30న వెలువడిన ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌కు చెందిన డీ శ్రీనివాస్ గెలిచారు.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



### విద్య, ఉద్యోగ సమాచారం

## మనూలో యూజీ, పీజీ కోర్సులు...

**హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ)లోని డైరెక్టరేట్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కింది కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది.**

- **కోర్సులు:** పీజీ (ఉర్దూ, ఇస్లామిక్ స్టడీస్, ఇంగ్లిష్, అరబిక్, హిస్టరీ, హిందీ),యూజీ (బీఏ, బీకాం, బీఎస్సీ/బీఎస్సీ (లైఫ్ సైన్సెస్)
- డిప్లొమా ప్రోగ్రామ్, సర్టిఫికెట్ ప్రోగ్రామ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 10
- **వెబ్‌సైట్:** https://manuu.edu.in

## బామర్ లారీలో...

**ప్రభుత్వ రంగ సంస్థ బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 29
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఆఫీసర్/జూనియర్ ఆఫీసర్
- **విభాగాలు:** అకౌంట్స్ అండ్ ఫైనాన్స్, బ్రాండ్, పీడీసీ, కమర్షియల్, ఐటీ, ట్రావెల్, ఆపరేషన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 4
- **వెబ్‌సైట్:**https://www.balmerlawrie.com

## మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో...

**మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 31
- **పోస్టులు:** ప్రాజెక్ట్ ఇంజినీర్
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్/ఐటీ, మెటలర్జీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 11
- **వెబ్‌సైట్:** www.avnl.co.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్-1 : కరెంట్ అఫైర్స్, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# సుప్రీంకోర్టు తొలి సమావేశం ఎప్పుడు జరిగింది?

## సెప్టెంబర్ 19 తరువాయి..

**576. కింది వివరణలను పరిశీలించండి.**
ఎ. జస్టిస్ వి.ఆర్. కృష్ణ అయ్యర్ భారత ప్రధాన న్యాయమూర్తిగా పని చేశాడు
బి. భారత న్యాయ వ్యవస్థలో ప్రజా ప్రయోజన వ్యాజ్యంకు జస్టిస్ వి.ఆర్. కృష్ణ అయ్యర్ మూల పురుషుల్లో ఒకడిగా గుర్తించడం జరిగింది
ఏది/ ఏవి సరైనవి?
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

**577. కింది వాటిలో ఏది/ఏవి సుప్రీంకోర్టు ప్రాథమిక అధికార పరిధిలో ఉన్నది/ఉన్నాయి?**
ఎ. భారత ప్రభుత్వం, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య వివాదం
బి. పార్లమెంట్‌లోని ఏదైనా సభ లేదా రాష్ట్ర శాసన సభలకు సంబంధించి ఎన్నికలకు సంబంధించిన వివాదం
సి. భారత ప్రభుత్వం, ఒక కేంద్ర పాలిత ప్రాంతం మధ్య వివాదం
డి. రెండు లేదా ఎక్కువ రాష్ట్రాల మధ్య వివాదం
**సరైన జవాబు గుర్తించండి?**
1. ఎ, బి 2. బి, సి
3. ఎ, డి 4. సి, డి

**578. సుప్రీంకోర్టు స్వతంత్ర ప్రతిపత్తిని సంరక్షించే అంశం/అంశాలు?**
ఎ. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకంలో రాష్ట్రపతి భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించాలి
బి. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను భారత ప్రధాన న్యాయమూర్తి మాత్రమే తొలగించగలడు
సి. భారత సంచిత నిధి నుంచి న్యాయమూర్తుల జీతాలు చెల్లిస్తారు. వీటిపై శాసనసభలు ఓటు వేయవు
డి. సుప్రీంకోర్టులోని అధికారుల సిబ్బంది నియామకాలను భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి ప్రభుత్వమే చేస్తుంది
**ఏది/ఏవి సరైనవి?**
1. ఎ, సి 2. సి, డి
3. డి 4. ఎ, బి, సి, డి

**579. కింది వాటిలో ఏది సుప్రీంకోర్టు, హైకోర్టు రెండింటి అధికార పరిధిలోకి వస్తుంది?**
1. కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాలు
2. రాష్ట్రాల మధ్య వివాదాలు
3. ప్రాథమిక హక్కుల పరిరక్షణ
4. రాజ్యాంగ అతిక్రమణానికి వ్యతిరేకంగా పరిరక్షణ

**580. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాలనాధికారిగా వ్యవహరించినప్పుడు అతడు దేనికి అధీనుడై ఉండాలి?**
1. హైకోర్టు ఇతర న్యాయమూర్తుల, రిట్ జారీ అధికార పరిధి
2. భారత ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక నియంత్రణ
3. రాష్ట్ర గవర్నర్ వివేచన అధికారాలు
4. దీనికి సంబంధించి ముఖ్యమంత్రికి కల్పించిన ప్రత్యేక అధికారాలు

**581. భారత హైకోర్టులకు సంబంధించి కింది వాక్యాలను గమనించండి.**
ఎ. దేశంలో 18 హైకోర్టులు ఉన్నాయి
బి. అందులో మూడు హైకోర్టుల అధికార పరిధి ఒక రాష్ట్రానికి మించి ఉన్నాయి
సి. ఏ కేంద్ర పాలిత ప్రాంతం సొంత హైకోర్టు కలిగి లేదు
డి. హైకోర్టు న్యాయమూర్తులు 62 సంవత్సరాల వరకు పదవిలో కొనసాగుతారు
**సరైనది ఏది?**
1. ఎ, బి, డి 2. బి, సి
3. ఎ, డి 4. డి

**582. హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలు దేని ఖర్చులుగా గుర్తిస్తారు?**
1. భారత సంచిత నిధి
2. రాష్ట్ర సంచిత నిధి
3. భారత ఆకస్మిక నిధి
4. రాష్ట్ర ఆకస్మిక నిధి

**583. వీటిలో ఏ హైకోర్టుకు అండమాన్, నికోబార్ దీవుల భూభాగంపై భౌగోళిక అధికార పరిధి ఉంది?**
1. ఆంధ్రప్రదేశ్ 2. కోల్‌కతా
3. మద్రాసు 4. ఒడిశా

**584. కింది వివరాలు పరిశీలించండి?**
ఎ. దేశంలో 25 హైకోర్టులు ఉన్నాయి
బి. పంజాబ్, హర్యానా, కేంద్ర పాలిత ప్రాంతాలైన చండీఘర్‌లకు కామన్ హైకోర్టు ఉంది
సి. ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతానికి సొంత హైకోర్టు ఉంది
1. బి, సి 2. ఎ, బి
3. ఎ, బి, సి 4. సి

పోటీ పరీక్షల ప్రత్యేకం
పాలిటీ బిట్స్

**585. ప్రతిపాదన(ఎ): దేశంలో ప్రతి రాష్ట్రం తన భూభాగంలో హైకోర్టును కలిగి ఉంటుంది.**
**హేతువు (ఆర్):** భారత రాజ్యాంగం ప్రతి రాష్ట్రానికి ఒక హైకోర్టును ఏర్పరచింది.
1. ఎ, ఆర్ సరైనవి, ఆర్, ఎ కు సరైన వివరణ
2. ఎ, ఆర్ సరైనవి, ఆర్, ఎ కు సరైన వివరణ కాదు
3. ఎ సరైనది, ఆర్ తప్పు
4. ఎ తప్పు, ఆర్ సరైనది

**586. కింది వివరణలు పరిశీలించండి.**
ఎ. హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా పని చేసిన ఒక వ్యక్తి సుప్రీంకోర్టులో మినహాయించి దేశంలో ఏ న్యాయస్థానంలో కానీ లేదా ఏ ప్రాధికారి ఎదుట కానీ వాదించరాదు, వ్యవహరించరాదు
బి. భారత భూభాగంలో ఏదైనా జ్యూడీషియల్ ఆఫీస్‌లో కనీసం ఐదు సంవత్సరాలు ఒక వ్యక్తి పనిచేస్తే తప్ప అతడు హైకోర్టు న్యాయమూర్తి నియామకానికి అర్హుడు కాదు
**ఏది/ఏవి సరైనవి?**
1. ఎ 2. బి 3. ఎ, బి
4. ఎ, బి కాదు

**587. కింది వివరణలు పరిశీలించండి.**
ఎ. హైకోర్టు న్యాయమూర్తుల తొలగింపు పద్ధతి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తొలగింపు వలే ఉంటుంది
బి. పదవీ విరమణ తర్వాత శాశ్వత హైకోర్టు న్యాయమూర్తి దేశంలో ఏ న్యాయస్థానంలో కానీ లేదా ఏ అధికార వ్యవస్థ ముందు కానీ వాదించరాదు.
**పై వివరణల్లో ఏదీ/ ఏవి సరైనవి?**
1. ఎ 2. బి
3. ఎ, బి 4. ఎ, బి కాదు

**588. దేశంలో ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలపై కేంద్రపాలిత ప్రాంతాలు కాకుండా పరిధి ఉన్న హైకోర్టులు ఎన్ని ఉన్నాయి?**
1. 2 2. 3 3. 4 4. 5

**589. భారత రాజ్యాంగం ప్రకారం జిల్లా న్యాయమూర్తి అనే పదాన్ని దేనిలో చేర్చలేదు?**
1. ప్రెసిడెన్సీ ప్రధాన మేజిస్ట్రేట్
2. సెషన్స్ న్యాయమూర్తి
3. ట్రిబ్యునల్ న్యాయమూర్తి
4. చిన్న అంశాల న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి

**590. కింది వివరణలు పరిశీలించండి.**
ఎ. జిల్లా కోర్టు, సెషన్స్ జిల్లాలో అత్యున్నత క్రిమినల్ కోర్టు
బి. హైకోర్టును సంప్రదించి గవర్నర్ జిల్లా న్యాయమూర్తులను నియమిస్తారు
సి. జిల్లా న్యాయమూర్తిగా నియమింపబడే వ్యక్తికి ఉండాల్సిన అర్హత ఏడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు ప్లీడర్‌గా కానీ లేదా అడ్వకేట్‌గా కానీ పనిచేసి ఉండాలి. లేదా కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వాల జ్యుడీషియల్ సర్వీస్‌లో అధికారిగా పనిచేసి ఉండాలి
డి. సెషన్స్ జడ్జి మరణ శిక్ష విధించినప్పుడు దాన్ని అమలు చేయడానికి హైకోర్టు ధ్రువీకరించాలి
**పై వివరణలో ఏది సరైనది?**
1. ఎ, బి 2. బి, సి, డి
3. ఎ, డి 4. ఎ, బి, సి, డి

**591. రాజ్యాంగం 98వ సవరణ బిల్లు దేనికి సంబంధించింది?**
1. సముచితమైన సర్వీస్ పన్నుని కేంద్రం విధించినట్లుగా అధికారం ఇవ్వడం
2. జాతీయ జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు
3. 2001 జనాభా లెక్కల ప్రకారం ఎన్నికల నియోజకవర్గాలని తిరిగి సర్దుబాటు చేయడం
4. రాష్ట్రాల మధ్య కొత్త సరిహద్దులను నిర్ణయించడం

**592. సుప్రీంకోర్టు తొలి సమావేశం ఎప్పుడు జరిగింది?**
1. జనవరి 26, 1950
2. జనవరి 27, 1950
3. జనవరి 28, 1950
4. జనవరి 29, 1950



**593. సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు ఉంటారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు ఇతర న్యాయమూర్తుల సంఖ్య 7 కాగా ప్రస్తుతం 25 (1986 నుంచి) ఈ సంఖ్య పెంపొందించిన వివిధ సంవత్సరాలు, ఆ సంవత్సరంలో పెంచిన సంఖ్యల్లో ఏది సరైనది?**
1. 1950లో 10 2. 1960లో 13
3. 1977లో 17 4. పైవన్నీ

**594. రాష్ట్రపతి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించాలంటే ప్రధానన్యాయమూర్తి ఆధ్వర్యంలో ఉండే కొలీజియం సూచన ఆధారంగా నియమించాలి. అవి మూడు కేసుల్లో ప్రకటించడం జరిగింది. వీటి విషయంలో సరైన జత ఏది?**
1. ఫస్ట్ జడ్జెస్ కేసు (1982)- ప్రధాన న్యాయమూర్తి సలహాను తప్పనిసరిగా పాటించే అవసరం లేదు
2. సెకండ్ జడ్జెస్ కేసు (1998)- ప్రధాన న్యాయమూర్తి తన సలహాను మరో ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులను సంప్రదించి ఇవ్వగా ఆ సలహాను తప్పనిసరిగా రాష్ట్రపతి పాటించాలి
3. థర్డ్ జడ్జెస్ కేసు (1998)- ప్రధాన న్యాయమూర్తి మరో నలుగురు సీనియర్ న్యాయమూర్తులను సంప్రదించి ఇచ్చిన సలహాను తప్పనిసరిగా రాష్ట్రపతి పాటించాలి
4. పైవన్నీ

**595. 1987లో తొలిసారి లా కమిషన్ దేశంలో ఒక జాతీయ జ్యుడీషియల్ కమిషన్ ఉండాలని సూచించింది. ఇది ఏర్పాటు చేయాలని రాజ్యాంగ సమీక్షా కమిషన్ కూడా సూచించింది. ఈ సంస్థ సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తుల ఎంపిక, నియామకం, పదోన్నతులు బదిలీ వ్యవహారాలు పరిశీలిస్తుంది. దీనిలో ఎవరికి సభ్యత్వం ఉంటుంది ?**
1. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (అధ్యక్షుడు) సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు
2. సుప్రీంకోర్టు, హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తులు, అటార్నీ జనరల్
3. ప్రముఖ న్యాయవేత్తలు, న్యాయశాఖ మంత్రిత్వ ప్రతినిధి
4. పై అందరూ

**596. సాధారణంగా సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిని ప్రధాన న్యాయమూర్తి నియమిస్తాడు. ఈ సంప్రదాయానికి తొలిసారి 1973లో గండి పడింది. ఎప్పటి నుంచి ఈ నియమం మరోసారి ఉల్లంఘించబడలేదు?**
1. 1975 2. 1985
3. 1993 4. 1994

**597. కింది వాటిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తికి ఉండాల్సిన అర్హత?**
ఎ. భారత పౌరసత్వం
బి. కనీసం 35 సంవత్సరాల వయసు ఉండాలి
సి. గవర్నర్ దృష్టిలో ప్రముఖ న్యాయవేత్త అయి ఉండాలి
డి. ఏదైనా హైకోర్టులో కనీసం 10 సంవత్సరాలు న్యాయమూర్తిగా అనుభవం
ఇ. ఏదైనా హైకోర్టులో కనీసం 5 సంవత్సరాలు న్యాయవాదిగా అనుభవం
1. ఎ, బి, సి, డి, ఇ 2. ఎ, బి, సి
3. ఎ, బి 4. ఎ

**598. సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో ప్రమాణ స్వీకారం చేయించేవారు?**
1. గవర్నర్ 2. రాష్ట్రపతి
3. ప్రధాన న్యాయమూర్తి
4. స్పీకర్

**599. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవీ విరమణ వయసు?**
1. 60 సంవత్సరాలు
2. 62 సంవత్సరాలు
3. 65 సంవత్సరాలు
4. 66 సంవత్సరాలు

**600. పార్టీ ఫిరాయింపుల నిషేధానికి సంబంధించి రాజ్యాంగ సవరణ చట్టం ఏ సంవత్సరంలో ఆమోదించబడింది?**
1) 1980 2) 1985
3) 1989 4) 1991

**601. లోక్‌సభకు నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో 18 ఏళ్లు నిండిన భారత పౌరులు మొదటిసారి ఓటు హక్కును ఏ సంవత్సరంలో వినియోగించుకున్నారు?**
1) 1984 2) 1996
3) 1991 4)1989

**602. సరికాని వ్యాఖ్యను గుర్తించండి.**
1) దేశంలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం కలదు
2) దేశంలో సమాఖ్య ప్రభుత్వ విధానం ఉంది
3) భారతదేశం ఒక గణతంత్ర రాజ్యం
4) భారత్ ఒక లౌకిక రాజ్యం

**603. 97వ రాజ్యాంగ సవరణ చట్టం 2011 ద్వారా రాజ్యాంగంలో పొందుపరిచిన నూతన ప్రాథమిక హక్కు?**
1) విద్యా హక్కు
2) ఏ వృత్తినైనా చేపట్టే హక్కు
3) ఏ వ్యాపారాన్నైనా నిర్వహించే హక్కు
4) సహకార సంఘాలను ఏర్పాటు చేసే హక్కు

**సమాధానాలు**

| | | |
|---|---|---|
| 576. 2 | 577. 3 | 578. 1 |
| 579. 3 | 580. 2 | 581. 1 |
| 582. 2 | 583. 2 | 584. 1 |
| 585. 4 | 586. 4 | 587. 1 |
| 588. 2 | 589. 3 | 590. 4 |
| 591. 2 | 592. 3 | 593. 2 |
| 594. 4 | 595. 4 | 596. 3 |
| 597. 4 | 598. 2 | 599. 2 |
| 600. 2 | 601. 4 | 602. 1 |
| 603. 4 | | |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..